నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 8 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 8, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16


స్వరాష్ట్రంలో చారిత్రక కట్టడాలకు మహర్దశ

మెట్ల బావి నుంచి సైదానీమా టూంబ్స్ వరకు..

నగరంలో చారిత్రక, వారసత్వ కట్టడాల పునరుద్ధరణ

16

## వారసత్వ వైభవం



## డ్రగ్స్‌పై నిఘా

ఎన్నికల వేళ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు

ముఠాల కదలికలపై టీనాబ్ ప్రత్యేక దృష్టి

7

## రైళ్లలో పటాకులు నిషేధం



ప్రయాణికులు దీపావళి పేలుడు పదార్థాలు తేవొద్దు

నియంత్రణకు రైల్వే శాఖ ప్రత్యేక చర్యలు

తనిఖీల్లో దొరికితే రూ. 1000 జరిమానా

రైళ్లలో కనిపిస్తే 139కి కాల్ చేయండి

7






గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నందకిశోర్ వ్యాస్‌కు బీ ఫాం అందజేస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నాంపల్లికి ఆనంద్..

## గోషామహల్‌కు వ్యాస్

పెండింగ్ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్

8 మందికి బీ ఫారాలను అందజేసిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

14

### మంత్రి కేటీఆర్ రోడ్‌షో షెడ్యూల్




| తేదీ | నియోజకవర్గాలు |
|---|---|
| 15 | కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి |
| 16 | అంబర్‌పేట, ముషీరాబాద్ |
| 17 | గోషామహల్, సికింద్రాబాద్ |
| 18 | జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ |
| 19 | సనత్‌నగర్, కంటోన్మెంట్ |
| 20 | ఎల్బీనగర్ |
| 21 | శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ |
| 22 | మల్కాజ్‌గిరి, ఉప్పల్ |
| 25 | సీఎం కేసీఆర్ బహిరంగ సభ |

# తారక మంత్రం




# గెలుపే లక్ష్యం

## గ్రేటర్‌లో మంత్రి కేటీఆర్ రోడ్ షోలు

ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకు..

రోజుకు రెండు సెగ్మెంట్లు

15 నియోజకవర్గాల్లో ప్రచారం

25న సీఎం కేసీఆర్ బహిరంగ సభ

ప్రచారంలో దూకుడు పెంచిన బీఆర్ఎస్

సిటీబ్యూరో, నవంబరు 7 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్ పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణుల్లో ఎన్నికల జోష్ నింపేందుకు మంత్రి కేటీఆర్ సుడిగాలి పర్యటనకు రూట్ మ్యాప్ ఖరారైంది. ఈ నెల 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ 15 నియోజకవర్గాల్లో రోడ్ షో చేపట్టనున్నారు. గత ఎన్నికల సమయంలో, జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో అనుసరించిన ప్రచార వ్యూహాన్నే ఈ ఎన్నికల్లోనూ మంత్రి కేటీఆర్ అమలు చేయనున్నారు. 15 నియోజకవర్గాల్లో రోడ్‌షోలతో పాటు ఈ నెల 25వ తేదీన సీఎం కేసీఆర్ బహిరంగసభను నిర్వహించనున్నారు. వీటితోపాటు హైదరాబాద్ సహా పలు నియోజకవర్గాల్లోని వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించనున్నారు.




బేగంపేట్ డివిజన్‌లో మంగళవారం ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కృష్ణారావుకు విస్తరాకుల్లో గీసిన సీఎం కేసీఆర్, మాధవరం చిత్రాలను బహూకరిస్తున్న అభిమానులు

## టాప్‌గేరులో కారు ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ ప్రచారం కొత్తపుంతలు తొక్కుతున్నది. ఇప్పటికే రెండు దఫాలుగా ప్రచారం ముగించిన గులాబీ అభ్యర్థులు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. కార్యకర్తలను కలుపుకొనిపోతూ ప్రజల్లో కలిసిపోతున్నారు. ఆట, పాటలతో సందడి చేస్తున్నారు. మన నాయకుడు మనలో ఒకడు అంటూ ఓటర్ల మనసులను గెలుచుకుంటున్నారు.

10,11 లో



కంటోన్మెంట్ ప్రచారంలో భాగంగా డప్పు కొడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తదితరులు